మన తెలుగు దిన పత్రిక ప్రజా గళం

A9 NEWS TELANGANA

R.NO. T/TG/2026/0111/2018/1268

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక 08 బుధవారం 01 ఏప్రిల్ 2026 పేజీలు :08 వెల:రూ.5/-


పంజాబ్ థ్రిల్లింగ్ విన్..



2 లో..

## ఐదు రాష్ట్రాల్లో హామీల హోళీ!

# లక్షల కోట్లతో ఖజానా ఖాళీ!



**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**

తమిళనాడు నుంచి అసోం వరకు.. కేరళం నుంచి బెంగాల్ వరకు.. ఐదు రాష్ట్రాల్లో ఒక వింత ధోరణి ప్రబలుతోంది! దాని పేరు.. 'ఉచితం'! అక్షరం నేర్పే విద్య.. ప్రాణం పోసే వైద్యం.. ఆకలి తీర్చే పౌష్టికాహారం.. ఇదీ ప్రజల భవిష్యత్తు కోసం చేసే నిజమైన సంక్షేమం! కానీ.. ఓటు కోసం కురిపిస్తున్న ఫ్రిజ్‌లు, ఎన్నికల వేళ పంచుతున్న ల్యాప్‌టాప్‌లు, ఖాతాల్లో వేస్తున్న వేల రూపాయల నగదు.. ఇది కాదు కదా సంక్షేమానికి అర్థం. ఒక పేదవాడికి సైకిల్ కొనివ్వడం 'ఉచితం' అనుకుంటే.. అదే సైకిల్‌పై తను కూరగాయలు అమ్ముకుని బతకేలా చేయడం 'సంక్షేమం'. ఒకరికి చేపను వండి పెట్టడం 'ఉచితం'.. అదే అతనికి చేపలు పట్టడం నేర్పించడం 'సంక్షేమం'. ఈ డిఫరెన్స్ ఎందుకు మరిచిపోతున్నాయి పార్టీలు? 'శ్రీలంక దివాళా తీసినట్టు'.. అనే మాట వాడుతుంటారు ఉచితాలు విన్నప్పుడల్లా? ఎందుకో తెలుసా. ఎన్నికల్లో గెలవడం కోసం పన్నులు

మిగతా 2 లో..

## తెలంగాణకు కేంద్రం

# ప్రత్యేక నిధులు విడుదల



**మన ప్రజాగళం, హైదరాబాద్.**

తెలంగాణలోని గ్రామాలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ప్రత్యేక గ్రాంట్ల నిధులను మంగళవారం విడుదల చేసింది. ఈ మేరకు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు వీటిని విడుదల చేసింది. తెలంగాణలోని మరో ఆరు రాష్ట్రాలకు కూడా గ్రాంట్లను విడుదల చేస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రంలోని గ్రామాలకు ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది.

మిగతా 2 లో..

# టెహ్రాన్‌కు గండం



**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**

రాన్-అమెరికా మధ్య ముదురుతున్న యుద్ధ మేఘాలు మరింత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడుతోంది. అణు ఆయుధాలను ప్రయోగించబోతున్నారన్న అనుమానం అన్ని దేశాల్లోనూ ఆందోళన పెంచుతోంది. పశ్చిమ ఆసియాలో యుద్ధం పెను ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఇరాన్‌లోని అణు కేంద్రాలు , సైనిక స్థావరాలపై అమెరికా-ఇజ్రాయెల్ ఉమ్మడి దాడులు తీవ్రతరం కావడంతో, పరిస్థితి అణు యుద్ధానికి దారితీసే అవకాశం ఉందనే హెచ్చరికలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా దాదాపు కోటి జనాభా కలిగిన టెహ్రాన్ నగరంపై అణు ఆయుధాల ప్రయోగం జరిగితే సంభవించే భారీ ప్రాణనష్టం చాలా ఎక్కువగా

మిగతా 2 లో..

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు.

## వెనక్కి తగ్గేది లేదంటూనే ప్రభుత్వంపై ఆరోపణలు



**మన ప్రజాగళం, హైదరాబాద్.**

ప్రభుత్వంపై తను చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికే తన కుటుంబ సభ్యులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు నోటీసులు ఇచ్చి వేధిస్తున్నారని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆయన ఆరోపించారు. హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు ఇచ్చింది. గతంలో మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర

# ఆలయంలో తొక్కిసలాట!

## 8 మంది భక్తులు మృతి

**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**

చైత్ర మాసంలోని నేడు చివరి మంగళవారం కావడంతో బీహార్‌లోని నలందలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఇక్కడి ఓ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో దాదాపు ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. మృతులంతా మహిళలే కావడం విశేషం. మరోవైపు పదుల సంఖ్యలో భక్తులు తీవ్రంగా..

నలంద, మార్చి 31: బీహార్‌లోని నలందలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఇక్కడి ఓ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో దాదాపు ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. మృతులంతా మహిళలే కావడం విశేషం. మరోవైపు పదుల సంఖ్యలో భక్తులు తీవ్రంగా గాయపడ్డారు. నలంద జిల్లాలోని బీహార్ షరీఫ్‌కు దాదాపు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న మఘ్రా గ్రామంలోని శీతలాష్టమి ఆలయం వద్ద ఈ తొక్కిసలాట జరిగింది.ఈ రోజు చైత్ర మాసంలోని చివరి మంగళవారం




మిగతా 2 లో..

# దళపతి విజయ్ ఆస్తులు ఎంతో తెలుసా..?

**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**

అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్న నటుడు విజయ్..తన ఆస్తుల చిట్టాను విప్పారు. పెరంబూర్, తిరుచి ఈస్ట్ నియోజకవర్గాల నుండి నామినేషన్ దాఖలు చేసిన ఆయన, తన నికర ఆస్తుల విలువ రూ. 600 కోట్లకు పైమాటేనని వెల్లడించారు. ఆదాయపు పన్ను వివాదాల నుండి కుటుంబ సభ్యులకు ఇచ్చిన అప్పుల వరకు విజయ్ అఫిడవిట్‌లో తెలిపిన ఆసక్తికర అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో తొలిసారి నిలుస్తున్న తమిళ వెట్రి కళగం అధినేత, సూపర్ స్టార్ విజయ్ తన ఆస్తుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. సోమవారం పెరంబూర్, తిరుచి ఈస్ట్ నియోజకవర్గాలకు నామినేషన్ దాఖలు



మిగతా 2 లో..

## కేరళలో బీజేపీ అగ్రనేతల

# విస్తృత ప్రచారం

## - మార్పు కనిపిస్తోందని ధీమా!



**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**

కేరళలో బీజేపీ అగ్రనేతలు విస్తృతంగా పర్యటిస్తున్నారు. బీజేపీకి ఈ సారి మెరుగైన ఫలితాలు వస్తాయనే అంచనాలతో కీలక నేతల్ని ప్రచార బరిలోకి దింపారు. యువనేతలకు ఎన్నికల బాధ్యతలిచ్చారు.
కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. రాష్ట్రంలో

మిగతా 2 లో..


## విలేఖరులు కావలెను

విశేష ఆదరణతో దూసుకుపోతున్న ......" మన ప్రజాగళం " తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేఖరులు కావలెను. వివిధ మండలాల వారీగా, జిల్లాల వారీగా స్టాఫర్లు, మరియు ఆర్.సి.ఇన్‌ఛార్జులు,రిపోర్టరు, కావలెను.

మన తెలుగు దిన పత్రిక ప్రజా గళం

**సంప్రదించవలసిన ఫోన్ నెం.**

**93908 75876,75695 75083**



# దారిలోకి రాని ఇరాన్!

## ట్రంప్‌లో పెరిగిపోతున్న అసహనం! మిత్రదేశాలకు తీవ్ర హెచ్చరిక!

**మన ప్రజాగళం, న్యూఢిల్లీ**

ఇరాన్‌తో జరుగుతున్న వార్‌ను ముగించాలనే చర్చలు కొలిక్కి రాకపోవడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌లో అసహనం పెరిగిపోతోంది. అందుకే రోజుకో ప్రకటనతో ప్రపంచాన్ని గందరగోళ పరుస్తున్నారు.

ఇరాన్‌తో వార్ మొదలు పెట్టిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇప్పుడు ఎలా ముగించాలో అర్థం కావడం లేదు. చర్చల పేరుతో ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా, ఎలా బెదిరిస్తున్నా ప్రయోజనం ఉండటం లేదు. అందుకే అందరిపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. రోజుకో ప్రకటనతో ప్రపంచాన్నే గందరగోళంలోకి నెట్టేస్తున్నారు. ఇప్పుడు కూడా మిత్ర దేశాలపై తీవ్ర అసహనంతో కీలక వ్యాఖ్యలు చేశారు.



**మీ చమురు మీరు తెచ్చుకోండి: ట్రంప్**

ప్రస్తుతం ప్రపంచం ఈ దుస్థితి ఎదుర్కోవడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రమే కారణమని ప్రపంచంలో ఎవరిని అడిగినా చెబుతున్నారు. అయితే తన తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఆయన ఇరాన్, మిత్ర దేశాలపై ఇష్టం వచ్చిన ప్రకటన చేస్తున్నారు. ఇంత మేలు చేస్తున్నా తనకు ఎవరూ సహకరించడం లేదనే అసహనం ఆయనలో కనిపిస్తోంది. అందుకే మీ బతుకు మీరే చూసుకోండని బెదిరింపులకు దిగుతున్నారు. అమెరికా ఇకపై ఎలాంటి సహాయం చేయబోదని కూడా వార్నింగ్ ఇస్తున్నారు. బ్రిటన్ వంటి దేశాలను ఉద్దేశించి మీ చావు మీరు చావండి అన్నట్టు మాట్లాడుతున్నారు. రోజు రోజుకు మారుతున్న ట్రంప్ ప్రవర్తన చర్చనీయాంశమవుతోంది. మిత్ర దేశాలపై ట్రంప్ ఆగ్రహానికి

మిగతా 2 లో..

# ఉప్పల్‌కు తప్పని తిప్పల్..

## రోడ్లపైన ఎక్కడి చెత్త అక్కడే..డ్రైనేజీ తవ్వారు వదిలేశారు....



గ్రేటర్ హైదరాబాద్ ప్రతినిధి ..మన ప్రజా గలం మార్చి 31...

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్పొరేషన్ పరిధిలో ఉప్పల్ ,చిలక నగర్ మెయిన్ రోడ్డు పరిధిలో కుషాయిగూడ వైపు వెళ్లే రహదారి ఇరువైపులా చెత్తా,చెదారంతో నిండిపోతుంది రోడ్డు డ్రైనేజీ నిర్మాణాల పేరిట మూడు నెలలు నిర్మాణం పనులు కావస్తున్న తవ్వి వదిలేశారు జి.హెచ్.ఎం.సి అధికారులు గానీ రోడ్లు, భవనాల శాఖ అధికారులు కానీ పట్టించుకున్న నాధుడు కరువయ్యాడు. చిల్కానగర్ రోడ్డు వాహనదారులతో భారీ గా ప్రధాన రహదారి గుండా వాహనాలు వెళుతుంటాయి. రోడ్ల నిర్మాణాలు డ్రైనేజీ నిర్మాణాలు మంచినీటి పైపులైన్లో నీరు కలవడం వలన కలుషితమైన నీరు చిల్కానగర్, గణేష్ నగర్ కావేరి నగర్ వాసులకు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు మురికి నీరు రావడం వలన అనేక చర్మ వ్యాధుల బారిన పడుతున్నారు. జి.హెచ్.ఎం.సి ,పలు రాజకీయ పార్టీ నాయకులు ఫిర్యాదు చేసినప్పటికీ నిమ్మకు నీరు ఎత్తునట్టు వివరిస్తున్నారు .ఒకవైపు ముఖ్యమంత్రి సమీక్ష సమావేశంలో ఎక్కడైనా చెత్త వేసినట్టు తమ దృష్టికి వస్తే అధికారులను సస్పెండ్ సైతం వెనకాడేది లేదని చెబుతున్నప్పటికీ ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో చెత్తాచెదారాలు చెడు దుర్గంధంతో దర్శనమిస్తున్నాయి. ప్రధాన రహదారి గుండా చెత్తా,చెదారాలు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల కండ్లకు కనబడడం లేదా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఉప్పల్లో దోమల బెడద తీవ్ర స్థాయిలో ఉన్నప్పటికీ ఫాగింగ్ జరపాల్సిన వాహనాలు ఇప్పటికీ నివారణ చేసిన పాపాన పోలేదు. సాయంత్రం అయితే బయట నిలబడాలన్న దోమల వలన తీవ్ర ఇక్కట్లకు నగరవాసులు ఇబ్బందులు పడుతున్నారు. శంకుస్థాపనలకు, రోడ్ల నిర్మాణాల ప్రారంభోత్సవాలకు నాయకులు చూపిస్తున్న దృష్టి, నగరవాసుల సమస్యలపై కనబడడం లేదని స్థానికులు అంటున్నారు .రాబోయే గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో లో అనేక సమస్యలు తాండవిస్తున్నప్పటికీ సమస్యల పరిష్కారానికి అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల సైతం ఎక్కడా కనబడడం లేదని వా పోతున్నారు. ఇప్పటికైనా ఒకవైపు చెత్తాచెదారం దుర్గంధం, వాసనతో రోడ్ల నిర్మాణం పనులను త్వరగా పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే .స్థానిక ఎంపీ.ను నగర కాలనీవాసులు కోరుకుంటున్నారు.



### సమ్మర్‌లో ఈ 8 పదార్థాలు తింటే

## డీహైడ్రేషన్ ముప్పు..!



వేసవి కాలం వచ్చిందంటే చాలు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవాలని అందరూ చెబుతుంటారు. అయితే మనం రోజూ తినే కొన్ని రకాల భారతీయ వంటకాలు మనకు తెలియకుండానే శరీరంలోని నీటి శాతాన్ని తగ్గించి డీహైడ్రేషన్‌కు గురిచేస్తాయని మీకు తెలుసా?

రుచి కోసం మనం ఆశగా తినే పచ్చళ్లు, మసాలా దట్టించిన వంటకాలు ఎండల సమయంలో శరీరానికి హాని చేయవచ్చు. వేసవిలో అలసట, నీరసం రాకుండా ఉండాలంటే మనం దూరంగా ఉండాల్సిన ఆ ఎనిమిది రకాల ఆహార పదార్థాల గురించి వివరంగా తెలుసుకుందాం.

భారతీయ భోజనంలో పచ్చళ్లు లేనిదే ముద్ద దిగదు, కానీ వీటిలో ఉండే సోడియం కంటెంట్ శరీరంలో నీటిని నిల్వ ఉంచేలా చేసి తరచుగా మూత్ర విసర్జనకు దారితీస్తుంది. దీనివల్ల అంతర్గతంగా నీటి నష్టం జరిగి వేసవిలో త్వరగా అలసిపోయేలా చేస్తుంది. అలాగే కారం ఎక్కువగా ఉండే మసాలా కూరలు శరీర ఉష్ణోగ్రతను పెంచి విపరీతంగా చెమట పట్టేలా చేస్తాయి. దీనివల్ల శరీరంలోని ద్రవాలు వేగంగా హరించుకుపోతాయి.

సమతుల్యతకు దెబ్బ..

డీప్ ఫ్రై చేసిన స్నాక్స్, చాట్స్ లో నూనె, ఉప్పు పాళ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియను నెమ్మదింపజేసి శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ సమతుల్యతను దెబ్బతీస్తాయి. మసాలా పాపడ్, ప్యాక్ చేసిన నమ్ కీన్స్ లో కూడా ప్రిజర్వేటివ్స్, ఉప్పు ఎక్కువగా ఉండటం వల్ల అవి శరీరంలోని నీటి శాతాన్ని తగ్గించి విపరీతమైన దాహాన్ని కలిగిస్తాయి. ఇవి తిన్నప్పుడు వెంటనే శక్తి వచ్చినట్లు అనిపించినా, కొద్దిసేపటికే డీహైడ్రేషన్ వల్ల నీరసం వచ్చే ప్రమాదం ఉంది.

చాలామంది ఎండలో కూడా వేడివేడిగా ఛాయ్ లేదా కోల్డ్ కాఫీ వంటి కెఫీన్ పానీయాలు తాగుతుంటారు. కెఫీన్ మూత్ర విసర్జనను పెంచి శరీరంలోని ద్రవాలను బయటకు పంపిస్తుంది. ఇక భారీగా మసాలాలు, నూనె వేసి వండిన నాన్ వెజ్ వంటకాలు కూడా వేసవిలో మంచివి కావు. ఇవి శరీరంలో వేడిని పుట్టించి దాహాన్ని పెంచుతాయి. కాబట్టి ఈ ఎండల సమయంలో వీలైనంత వరకు చలువ చేసే పదార్థాలను తీసుకుంటూ, ఈ ఎనిమిది రకాల ఆహారాలకు దూరంగా ఉండటం శ్రేయస్కరం. అప్పుడే ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండవచ్చు.

## ఎండాకాలంలో నాన్‌వెజ్ తింటే బాడీలో ఇంత జరుగుతుందా.. మీరు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయాలివే..

సాధారణంగా చాలామందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. అయితే ఎండలు మండిపోతున్న ఈ వేసవి కాలంలో మాంసాహారం విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రుచి కోసం అధికంగా మాంసం తింటే అది మీ జీర్ణవ్యవస్థపైనే కాకుండా మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఈ ఎండల్లో మాంసాహారానికి ఎందుకు దూరంగా ఉండాలో తెలుసుకుందాం..ఎండలు మండిపోతున్నాయి.. ఉదయం పది దాటితేనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇలాంటి ఉక్కపోత సమయంలో మన శరీరాన్ని చల్లగా ఉంచుకోవడం ఎంతో ముఖ్యం. అయితే చాలామందికి ముక్క లేనిదే ముద్ద దిగదు. వేడిని తట్టుకోవడానికి ఒకవైపు మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగుతూనే, మరోవైపు మసాలాలు దట్టించిన చికెన్, మటన్ వంటి మాంసాహారాలను లాగించేస్తుంటారు. కానీ వేసవిలో మాంసాహారం అతిగా తినడం వల్ల మీరు తెలియకుండానే అనేక ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మాంసంలో ఉండే అధిక ప్రోటీన్లు మన శరీర జీవక్రియపై అదనపు భారాన్ని పెంచుతాయి. దీనివల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రత పెరిగి, గుండెపోటు నుండి జీర్ణకోశ వ్యాధుల వరకు అనేక ముప్పులు పొంచి ఉన్నాయి.

ఎండల్లో మాంసాహారం ఎందుకు వద్దు?:

శరీరంలో ఉష్ణోత్పత్తి

మాంసాహారంలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని జీర్ణం చేయడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చు చేయాల్సి ఉంటుంది. దీనివల్ల శరీర అంతర్గత ఉష్ణోగ్రత పెరుగుతుంది. వేసవిలో ఇప్పటికే బయట వేడి ఎక్కువగా ఉండటం వల్ల మాంసం తింటే శరీరం మరింత వేడెక్కి తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తుంది.

డీహైడ్రేషన్

మాంసంలోని అధిక ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి శరీరానికి ఎక్కువ నీరు అవసరమవుతుంది. దీనివల్ల శరీరంలోని నీటి నిల్వలు త్వరగా ఖర్చయిపోయి, మీరు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది.

మందగించే జీర్ణక్రియ

వేసవిలో మన శరీర జీవక్రియ సహజంగానే నెమ్మదిస్తుంది. ఇటువంటి సమయంలో భారీ మాంసాహార భోజనాన్ని జీర్ణం చేసుకోవడం కడుపుకు పెద్ద భారమవుతుంది. ఫలితంగా ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు తలెత్తుతాయి.

త్వరగా పాడయ్యే ప్రమాదం

అధిక ఉష్ణోగ్రతల వల్ల మాంసం చాలా త్వరగా బ్యాక్టీరియా బారిన పడి పాడవుతుంది. సరిగ్గా నిల్వ చేయని లేదా సరిగ్గా ఉడకని మాంసం తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, విరేచనాలు వంటి ఆహార సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంది.



## సమస్యల పరిష్కారానికి కృషి..

### హనుమాన్ జయంతి వేడుకలకు ఆహ్వానం..



గ్రేటర్ హైదరాబాద్ ప్రతినిధి.. మన ప్రజాగళం.. మార్చి 31...

ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కారానికి చేస్తానని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హనుమాన్ జయంతి ఉత్సవ సమితి సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా అమీర్పేట్ డివిజన్లోని బిజేఆర్ నగర్ కాలనీలో కలుషిత మీరు సరఫరా అవుతుశీదని 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలోని నీటి సరఫరా లేకుండా రోగులు ఇబ్బంది పడుతున్నారని వారి వెంట వచ్చే నాయకులు ఇబ్బందులు గురవుతున్నారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. సమితి సభ్యులు ఈ సమస్యలపై ఎమ్మెల్యేకు వివరించగా అమీర్పేట్ సర్కిల్ వాటర్ వర్క్ అధికారితో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్య తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని చూస్తున్న ట్యాంక్ నీరు సరిపోవడం లేదని, ట్యాంకర్లను పంపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలు సమస్యలపై కాలనీవాసులు సభ్యులు సమస్యలు వివరించి శాసనసభ్యులు శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకురాగ సమస్య పరిష్కారానికి త్వరగా పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామనాసి సుకుమార్ బి. ఆర్.ఎస్ అధ్యక్షులు అశోక్ యాదవ్ ,ప్రవీణ్ రెడ్డి, పట్టా బలరాం, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం మరియు అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు

(మన ప్రజాగళం – పరకాల (హన్మకొండ ):




తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ ను క్రికెట్ హబ్ గా మార్చేందుకు తీసుకున్న నిర్ణయాల వల్ల గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు మహర్దశ పట్టనుంది.హన్మకొండలో నిర్వహించిన పత్రికా సమావేశంలో టీసీఏ రాష్ట్ర ప్రతినిధులు మాట్లాడుతూ వరంగల్ లో ఆధునిక సౌకర్యాలతో క్రికెట్ స్టేడియం నిర్మించనున్నట్లు ప్రకటించారు.ముఖ్యంగా గ్రామీణ ప్రతిభను వెలికితీసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న 10 అకాడమీలలో మొదటి అకాడమీని వరంగల్ లోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.దీనివల్ల ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ వంటి గ్రామాలకు చెందిన యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ పొందే అవకాశం లభిస్తుంది.ఐపీఎల్ మరియు అంతర్జాతీయ మ్యాచ్ లు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని గ్రామీణ క్రీడాకారులకు ప్రాధాన్యత ఇస్తామని వారు హామీ ఇచ్చారు.హెచ్‌సీఏలో జరుగుతున్న అవినీతిపై సీఐడీ దర్యాప్తు జరిపించాలని నిధులను రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ రంజీ క్రీడాకారులు మరియు జిల్లా స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డా. వై. అనూప్ రావు

మన ప్రజాగళం జగిత్యాల జిల్లా ప్రతినిధి.



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కోరుట్ల కు చెందిన డా. వై. అనూప్ రావు గారిని నియమించిన తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు చీ. రామచంద్ర రావు గారు, ఇట్టి నియామకానికి సహకరించిన ఇందురు పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ గారికి మరియు జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు తిరుమల వాసు, రుద్ర సుజాత, కలాల రాధ సాయిచందు, గూగులోతు శ్రీకాంత్, కోరుట్ల మండల ప్రెసిడెంట్ పంచరీ విజయ్, కోరుట్ల టౌన్ సెక్రెటరీ రాజేందర్, సాగర్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ లింగారెడ్డి, సుధావేణి మహేష్, గిన్నెల శ్రీకాంత్, బేక్కం అశోక్, మ్యాకల గణేష్, తులసి కృష్ణ, మాడవేణి నరేష్, పెండెం గణేష్, రాగంశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు

## చియా సీడ్స్ వీరికి యమ డేంజర్..

### పొరపాటున తింటే శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా..?

నేటి కాలంలో సూపర్ ఫుడ్ అనగానే అందరికీ గుర్తొచ్చేవి చియా గింజలు. బరువు తగ్గాలనుకునే వారు, ఫిట్‌నెస్‌పై ఆసక్తి ఉన్నవారు వీటిని అమితంగా ఇష్టపడతారు. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, ప్రోటీన్లకు ఇవి పెట్టింది పేరు. అయితే నాణేనికి రెండో పార్శ్వం ఉన్నట్లు.. చియా గింజలు అందరికీ ఆరోగ్యకరం కావు. కొన్ని ప్రత్యేక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని తీసుకుంటే ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చియా గింజలతో అద్భుత ప్రయోజనాలు: వీటిలో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులోని అధిక ఫైబర్ వల్ల కడుపు నిండిన అనుభూతి కలిగి, ఆకలి తగ్గుతుంది. ఫలితంగా బరువు తగ్గడం సులభమవుతుంది.

చియా గింజలతో అద్భుత ప్రయోజనాలు: వీటిలో ఉండే ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఇందులోని అధిక ఫైబర్ వల్ల కడుపు నిండిన అనుభూతి కలిగి, ఆకలి తగ్గుతుంది. ఫలితంగా బరువు తగ్గడం సులభమవుతుంది.

తక్కువ రక్తపోటు ఉన్నవారు: చియా గింజలకు రక్తపోటును తగ్గించే గుణం ఉంది. హైబీపీ ఉన్నవారికి ఇది మేలు చేసినా, ఇప్పటికే లో-బీపీతో బాధపడేవారు వీటిని తీసుకుంటే తల తిరగడం, విపరీతమైన అలసట లేదా స్పృహ కోల్పోయే ప్రమాదం ఉంది.తక్కువ రక్తపోటు ఉన్నవారు: చియా గింజలకు రక్తపోటును తగ్గించే గుణం ఉంది. హైబీపీ ఉన్నవారికి ఇది మేలు చేసినా, ఇప్పటికే లో-బీపీతో బాధపడేవారు వీటిని తీసుకుంటే తల తిరగడం, విపరీతమైన అలసట లేదా స్పృహ కోల్పోయే ప్రమాదం ఉంది.

# 'ఒక్క ఛాన్స్' ప్లీజ్: విజయ్ పిలుపు ఫలించేనా?

**మన ప్రజాగళం న్యూస్:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరాటాన్ని ఎంచుకున్న ప్రముఖ నటుడు, దళపతి



విజయ్.. ఒక్క ఛాన్స్ పిలుపుని చ్చారు. తన సొంత పార్టీ తమిళ వెట్రికగళం(టీవీకే) తరఫున పార్టీ అభ్యర్థులను ఆయన ఆదివారం ప్రకటించారు. తాను స్వయం గా రెండు నియోజకవర్గాల నుంచిపోటీ చేయనున్నారు. పెరంబూరు, తిరుచ్చి ఈస్ట్ నుంచి పోటీ చేయనున్నట్టు వెల్లడించారు. ఇక, తన పార్టీ తరఫున ఎక్కువ మంది యువతకు విజయ్ టికెట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా చెన్నైలో విజయ్ సభ నిర్వహించారు.

**సవాళ్లు ఎన్నో..**

విజయ్ పిలుపు గతంలో 2019లో ఏపీలో జగన్ ఇచ్చిన పిలుపు -ఒక్క ఛాన్స్- అన్నట్టే ఉందని ఏపీ సరిహద్దు ప్రాంతాల తమిళులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలావుంటే.. అసలు విజయ్ ఒక్క ఛాన్స్ పిలుపు ఏమేరకు ఫలిస్తుందన్నది ప్రశ్నగా మారింది. గతంలో మాదిరిగా తమ అభిమాన హీరోలు పార్టీలు పెట్టగానే హత్తుకుని.. అల్లుకుని ఓట్లు రాల్చే సంస్కృతికి తమిళులు ఎప్పుడో మంగళం పాడేశారు. అందుకే డీఎండీకే అధినేత, తమిళులు ఎంతో ప్రేమించిన విజయ్‌కాంత్ పార్టీ పెట్టినా.. ఆయనను ప్రజలు అక్కున చేర్చుకోలేదు. ఆయననే ఓడించారు. గత కొన్నాళ్ల కిందట విజయ్‌కాంత్ మృతి చెందారు. ఇక, కమల్ హాసన్ పార్టీ -మక్కల్ నీధి మయ్యం-ని కూడా ప్రజలు ఆదరించని విషయం తెలిసిందే. దీంతో ఆయన అధికార డీఎంకేతో పొత్తు పెట్టుకుని రాజ్యసభ సీటుకు పరిమితం అయ్యారు. ఒక్క వీరే కాదు.. అనేక మంది రాజకీయంగా వెలుగులోకి రాలేక పోయారు. ఇలాంటి సమయంలో విజయ్ ఒక్క ఛాన్స్‌ను ప్రజలు ఎలా అర్థం చేసుకుంటారన్నది చూడాలి. మరోవైపు.. విజయ్‌కి రాజకీయంగా ఎలాంటి అనుభవం లేదన్న వాదనను డీఎంకే సహా.. బీజేపీ బలంగా ప్రజల మధ్యకు తీసుకువెళ్తున్నా యి. అంతేకాదు.. కరూర్‌లో జరిగిన దుర్ఘటన తాలూకు విషాదాన్ని ప్రజలకు ఈ రెండు పార్టీలు గుర్తు చేస్తున్నాయి. మరోవైపు.. విజయ్ సతీమణి వర్సెస్ వివాహేతర సంబంధం వ్యవహారం కూడా ప్రజల మధ్య పెద్ద ఎత్తున ప్రచారంలో ఉంది. ఇలా.. కీలక అంశాలు విజయ్‌కు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయి. అంతేకాదు.. స్థానికంగా ఉన్న మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కళగం వంటి పార్టీలు.. విజయ్.. బీజేపీ ఒక్కటేనని ప్రచారం చేస్తున్నాయి. విజయ్‌కు అనుభవం లేదనే వారు..అదేసమయంలో ఆయన తన ఆస్తిని నిలబెట్టుకునేందుకు మాత్రమే రాజకీయాల్లోకి వచ్చారనే వారు పెరుగుతున్నారు. వీటితోపాటు విజయ్‌కు ఉన్న మరో మైనస్.. క్రిస్టియానిటీ ముద్ర. విజయ్ సహజంగానే క్రిస్టియన్. దీంతో బీజేపీ, అన్నాడీఎంకేల కూటమి.. హిందువుల ఓటు బ్యాంకును లక్ష్యంగా చేసుకుని.. విజయ్‌ను ఒక వర్గానికే పరిమితం చేస్తూ.. వ్యతిరేక ప్రచారం చేస్తున్నాయి. ఇక, యూత్‌ను ఆకట్టుకునే ప్రయత్నంలో ఉన్నా.. వీరు ఎంతవరకు ఓట్లు వేస్తారు? అనేది ప్రశ్నగా మారింది. మొత్తంగా ఒక్క ఛాన్స్ పిలుపు బాగున్నా.. విజయ్‌కు ఏమేరకు ప్లస్ అవుతుందన్నది సందేహమేనని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో చతుర్ముఖ పోరు నెలకొన్న విషయం తెలిసిందే.

# నిన్న ఏఐ... నేడు యుద్ధం

## - మారుతున్న ప్రపంచ భయాలు..
## - చెదరని మానవ పోరాట పటిమ!




**మన ప్రజాగళం న్యూస్:** గత ఏడాది కాలంగా ప్రపంచవ్యాప్తంగా ఏ ఇద్దరు వ్యక్తులు కలిసినా చర్చ అంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చుట్టూనే తిరిగేది. చాట్ జీపీటీ రాకతో టెక్నాలజీ ప్రపంచంలో ఒక పెద్ద భూకంపమే సంభవించింది. "నా ఉద్యోగం ఉంటుందా?"... "కోడింగ్ నేర్చుకోవడం వృథానేనా?", "యంత్రాలు మనుషులను బానిసలుగా చేసుకుంటాయా?" ఇలాంటి ప్రశ్నలతో సామాన్యుడి నుండి మేధావుల వరకు అందరూ వణికిపోయారు. ఐటీ కంపెనీల షేర్లు పతనం కావడం.. పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించడంతో భవిష్యత్తు అంధకారంగా కనిపించింది. కానీ ఒక్కసారిగా సీన్ మారిపోయింది. ఇప్పుడు ప్రపంచం చూపు టెక్నాలజీ స్క్రీన్ల మీద నుండి యుద్ధ భూమి వైపు మళ్లింది.

**ఏఐ భయాన్ని కమ్మేసిన యుద్ధ మేఘాలు**

నిన్నటి వరకు మన జీవనశైలిని ఏఐ మార్చేస్తుందని భయపడ్డాం. కానీ నేడు అసలు జీవించి ఉంటామా లేదా అన్నంతగా యుద్ధ మేఘాలు ప్రపంచాన్ని కమ్మేస్తున్నాయి. ముఖ్యంగా పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచాన్ని మూడవ ప్రపంచ యుద్ధం అంచున నిలబెట్టాయి. డొనాల్డ్ ట్రంప్ హయాం నుండి మొదలైన ఈ రాజకీయ చదరంగం ఇప్పుడు క్షిపణులు, డ్రోన్ దాడుల స్థాయికి చేరుకుంది. నిన్నటి వరకు 'ప్రాంప్ట్ ఇంజనీరింగ్' నేర్చుకోవాలనుకున్న యువత.. నేడు అంతర్జాతీయ వార్తల్లో 'బాలిస్టిక్ మిస్సైల్స్' సామర్థ్యం గురించి చదువుతోంది. టెక్నాలజీ సృష్టించే నిరుద్యోగం కంటే యుద్ధం సృష్టించే మారణహోమం భయంకరమైనదని ప్రపంచం గ్రహించింది.

**ఆర్థిక వ్యవస్థపై యుద్ధం కోలుకోలేని దెబ్బ**

యుద్ధం కేవలం సరిహద్దులకు పరిమితం కాదు. అది ప్రతి ఒక్కరి వంటగదిపై ప్రభావం చూపుతుంది. సముద్ర మార్గాల్లో రవాణా నిలిచిపోవడం వల్ల నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకుతాయి. పశ్చిమాసియాలో అస్థిరత నెలకొంటే చమురు ధరలు పెరిగి, పేద మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక వెన్నుముక విరుగుతుంది. యుద్ధ భయంతో ఇన్వెస్టర్లు వెనక్కి తగ్గడం వల్ల స్టాక్ మార్కెట్లు కుప్పకూలి, ఏఐ కంటే వేగంగా ఆర్థిక మాంద్యం వచ్చే ప్రమాదం ఉంది.

**చరిత్ర పునరావృతమవుతోంది**

మానవ చరిత్రను గమనిస్తే భయం అనేది ఎప్పుడూ ఒకేలా ఉండదు. "ఒకప్పుడు ప్లేగు, కలరా వంటి మహమ్మారులు ప్రపంచాన్ని భయపెట్టాయి. ఆ తర్వాత ప్రపంచ యుద్ధాలు ప్రాణాలను బలితీసుకున్నాయి. ఇటీవలి కాలంలో కోవిడ్-19 రూపంలో కంటికి కనిపించని శత్రువుతో పోరాడాం. ఇప్పుడు ఏఐ ఆందోళనలను యుద్ధం భర్తీ చేసింది. సవాళ్లు రూపం మార్చుకుంటున్నాయి తప్ప మనిషి ఎదుర్కొనే పోరాటం మాత్రం ఆగడం లేదు. ఒక సంక్షోభం నుండి బయటపడ్డామని ఊపిరి పీల్చుకునే లోపే మరో విపత్తు పలకరిస్తోంది.

**ఆందోళన వద్దు.. ఆత్మవిశ్వాసమే ఆయుధం**

ప్రస్తుత పరిస్థితుల్లో సామాన్యులు చేయాల్సింది భయంతో కుంగిపోవడం కాదు. అతిగా ఆందోళన చెందడం వల్ల మానసిక స్థిరత్వం దెబ్బతింటుంది. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని భయపడినా, యుద్ధం వస్తుందని వణికిపోయినా పరిష్కారం దొరకదు. చరిత్ర మనకు నేర్పిన పాఠం ఏమిటంటే "ఎంతటి కటిక చీకటినైనా చీల్చుకుంటూ మనిషి ముందుకు సాగగలడు." సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే శాంతి కోసం ప్రపంచ దేశాలు ఏకం కావాల్సిన సమయం ఇది. భవిష్యత్తులో ఏఐ మళ్ళీ ప్రధాన చర్చాంశం కావచ్చు లేదా సరికొత్త విపత్తు రావచ్చు. కానీ, మానవ పోరాట స్ఫూర్తి ముందు ఏదీ శాశ్వతం కాదు. భయం కంటే ఆత్మవిశ్వాసమే మనల్ని ఈ సంక్షోభం నుండి గట్టెక్కిస్తుంది.

# నాలుగు లక్షలకు పైగా కిట్ క్యాట్ బార్లు చోరీ..




**మన ప్రజాగళం న్యూస్:** యూరప్‌లో జరిగిన 'స్వీట్ హీస్ట్' గురించి ఇప్పుడు ప్రపంచం మాట్లాడుకుంటోంది. హాలీవుడ్ సినిమాలో దొంగతనాన్ని తలపిస్తోంది. దాదాపు 4 లక్షల కిట్‌క్యాట్ చాక్లెట్ బార్లను, అది కూడా 12 టన్నుల బరువున్న లోడ్‌ను ట్రక్కుతో సహా ఎత్తుకెళ్లడం అంటే అది మామూలు దొంగతనం కాదు. ఇటలీ నుంచి పోలాండ్‌కు వెళ్లాల్సిన ఈ భారీ కన్సైన్‌మెంట్ మధ్యలోనే మాయమవ్వడం నెస్లే (చీవర్శ్రీ) సంస్థను తీవ్రమైన షాక్‌కు గురి చేసింది. యూరప్‌లో పెరుగుతున్న కార్గో దొంగతనాలకు ఈ ఘటన ఒక నిలువుటద్దం. 4 లక్షల కిట్‌క్యాట్ బార్ల అపహరణ, దీని వెనుక ఉన్న అంతర్జాతీయ స్మగ్లింగ్ కోణాలను పరిశీలిస్తే..

**పక్కా ప్లాన్‌తో దొంగతనం!**

ఇటలీలోని నెస్లే ప్లాంట్ నుంచి సుమారు 4,13,793 కిట్‌క్యాట్ బార్లతో కూడిన ట్రక్కు పోలాండ్ గమ్యస్థానానికి బయలుదేరింది. గ్యాంగ్ చాలా చాకచక్యంగా ఈ లోడ్‌ను దారి మళ్లించింది. గమ్యస్థానానికి చేరుకోవాల్సిన సమయం దాటిపోయినా ట్రక్కు రాకపోవడంతో నెస్లే అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 12 టన్నుల చాక్లెట్లు అంటే అది ఒక చిన్నపాటి గోదాం నిండా సరిపోయే స్టాక్. ఇంత పెద్ద మొత్తాన్ని ఎవరికీ అనుమానం రాకుండా తరలించడం వెనుక ఒక వ్యవస్థీకృత ముఠా హస్తం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

**బ్లాక్ మార్కెట్ ముప్పు**

నెస్లే సంస్థ ఈ దొంగతనంపై తీవ్రంగా స్పందిస్తూ వినియోగదారులను, రిటైలర్లను అప్రమత్తం చేసింది. దొంగిలించబడిన ఈ 4 లక్షల కిట్‌క్యాట్ బార్లు తక్కువ ధరలకు అనధికారిక మార్కెట్లలో ప్రత్యక్షమయ్యే అవకాశం ఉంది. ఈ చాక్లెట్లను సరైన ఉష్ణోగ్రత వద్ద భద్రపరచకపోతే అవి పాడైపోయే అవకాశం ఉంది. కాలం చెల్లిన లేదా పాడైపోయిన చాక్లెట్లను కొత్త ప్యాకింగ్‌లో విక్రయించే ప్రమాదం ఉందని సంస్థ హెచ్చరించింది. అనుమానాస్పదంగా తక్కువ ధరకు కిట్‌క్యాట్ చాక్లెట్లు ఎవరైనా విక్రయిస్తే వాటి బ్యాచ్ నంబర్లను తనిఖీ చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

**పెరుగుతున్న కార్గో దొంగతనాలు!**

కొన్నేళ్లుగా యూరప్ ఖండంలో హైవేలపై వెళ్లే ట్రక్కులను దోచుకోవడం ఒక పెద్ద సమస్యగా మారింది. ఒకప్పుడు ఖరీదైన ఎలక్ట్రానిక్ వస్తువులను మాత్రమే దొంగిలించేవారు. కానీ ఇప్పుడు ఆహార పదార్థాలు, చాక్లెట్లు, మద్యం వంటి నిత్యావసరాలకు విపరీతమైన డిమాండ్ ఉండడంతో దొంగలు వీటిపై పడుతున్నారు. సరిహద్దులు దాటి వెళ్లేటప్పుడు ట్రక్కుల భద్రత కోసం జీపీఎస్ ట్రాకర్లు ఉన్నప్పటికీ, హ్యాకర్లు ఆ సిగ్నల్స్‌ను జామ్ చేసి మరీ దొంగతనాలకు పాల్పడుతున్నారు.

**అంతర్జాతీయ ముఠాల హస్తం?**


ఇటలీ, పోలాండ్ పోలీసులు సంయుక్తంగా ఈ 'చాక్లెట్ హీస్ట్'పై విచారణ జరుపుతున్నారు. ఈ దొంగతనంలో ట్రక్కు డ్రైవర్ ప్రమేయం ఉందా..? లేదా దారిలో ఎక్కడైనా హైజాక్ జరిగిందా..? అనే కోణంలో సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. 12 టన్నుల స్టాక్‌ను నిల్వ చేయడానికి పెద్ద గోదాములు అవసరం. కాబట్టి స్థానిక గ్యాంగ్‌ల సహకారం లేకుండా ఇది సాధ్యం కాదని అధికారులు భావిస్తున్నారు. హ్యాకర్లు ఏవైనా ఫేక్ డాక్యుమెంట్స్ సృష్టించి ఈ ఆర్డర్‌ను దక్కించుకున్నారా? అనే కోణంలో డిజిటల్ విచారణ సాగుతోంది.

**బ్రాండ్ ప్రతిష్ట!**

4 లక్షల కిట్‌క్యాట్ బార్ల విలువ కొన్ని కోట్ల రూపాయల్లో ఉంటుంది. ఇన్సూరెన్స్ కంపెనీలు ఈ నష్టాన్ని భరించినప్పటికీ, మార్కెట్‌లో సడన్ గా స్టాక్ కొరత ఏర్పడడం నెస్లేకు ఇబ్బందికరంగా మారింది. దొంగిలించబడిన స్టాక్ మార్కెట్లోకి వస్తే బ్రాండ్ పేరు దెబ్బతింటుందనేది కంపెనీ ప్రధాన ఆందోళన. అందుకే అధికారిక డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. కిట్ క్యాట్ దొంగలకు బాగా నచ్చినట్లు కనిపిస్తోంది. అందుకే 4 లక్షల బార్లతో ఉన్న పెద్ద కంటైనర్ చోరీ చేశారు. వినడానికి జోక్ గా ఉన్నా, అంతర్జాతీయ రవాణా వ్యవస్థలోని భద్రతా లోపాలను ఈ ఘటన ఎత్తిచూపుతోంది. యూరప్ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లోనే ఇలాంటి కార్గో దొంగతనాలు జరుగుతుంటే, రవాణా సంస్థలు తమ భద్రతా ప్రమాణాలను ఎంతలా పెంచుకోవాలో అర్థమవుతోంది. దొంగలు ఆ చాక్లెట్లను తినకముందే పోలీసులు పట్టుకుంటారో లేదో చూడాలి!

# హైఫా ఆయిల్ రిఫైనరీపై ఇరాన్ మిస్సైల్ దాడి..

## - మంటల్లో మునిగిన ఇజ్రాయెల్ చమురు కేంద్రం



**మన ప్రజాగళం న్యూస్:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. తాజాగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు మరో కీలక మలుపు తిరిగాయి. ఇజ్రాయెల్‌లోని అతిపెద్ద చమురు శుద్ధి కేంద్రంగా పేరుగాంచిన హైఫా నగరంలోని బజాన్ రిఫైనరీపై ఇరాన్ మిస్సైల్ దాడి జరపడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలకు దారితీసింది. ఈ దాడితో రిఫైనరీ పరిసరాల్లో భారీ మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బంది గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ దాడిలో ఆస్తినష్టం భారీగా జరిగినట్లు తెలుస్తోంది. ఇది ఈ రిఫైనరీపై జరిగిన రెండో దాడి కావడం గమనార్హం. ఇప్పటికే భద్రతా వ్యవస్థలను బలోపేతం చేసినప్పటికీ మిస్సైళ్లను అడ్డుకోవడంలో ఇజ్రాయెల్ రక్షణ వ్యవస్థలకు సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ దాడి తర్వాత ఇజ్రాయెల్ అత్యవసర స్థితిని ప్రకటించి కీలక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసింది. ప్రజలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఇదిలా ఉండగా మరోవైపు ఇజ్రాయెల్ కూడా ప్రతీకార చర్యలకు దిగినట్లు సమాచారం. కువైట్‌లోని ఉప్పునీటి శుద్ధి కర్మాగారంపై ఇజ్రాయెల్ దాడి జరిపిందని ఇరాన్ ఆరోపించింది. అయితే దీనిపై ఇజ్రాయెల్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. ఈ ఆరోపణలు నిజమైతే ఘర్షణలు మరింత విస్తరించే అవకాశముంది. ఈ పరిస్థితుల్లో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పరిస్థితిని మరింత వేడెక్కిస్తున్నాయి. హార్ముజ్ జలసంధిని తెరవకపోతే ఇరాన్‌పై తీవ్ర చర్యలు తీసుకుంటామని, అవసరమైతే విద్యుత్ కేంద్రాలు, చమురు బావులు, ఖర్గ్ ద్వీపాన్ని కూడా లక్ష్యంగా చేసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. ఈ ప్రకటనలు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. హార్ముజ్ జలసంధి ప్రపంచ చమురు సరఫరాలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ మార్గం మూసివేతకు గురైతే ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉంది. ఇప్పటికే చమురు ధరలు పెరుగుతుండగా, ఈ తాజా పరిణామాలు మార్కెట్లను మరింత అస్థిరంగా మారుస్తున్నాయి. ప్రస్తుతం పరిస్థితి ఎటు దారి తీస్తుందో అనేది అనిశ్చితంగా ఉంది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య నేరుగా యుద్ధం జరిగే అవకాశాలపై అంతర్జాతీయ సమాజం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఐక్యరాజ్యసమితి సహా పలు దేశాలు రెండు దేశాలు సంయమనం పాటించాలని పిలుపునిస్తున్నాయి. అయితే ఇరువైపులా దాడులు, హెచ్చరికలు కొనసాగుతుండటంతో పరిస్థితి మరింత విషమించే సూచనలు కనిపిస్తున్నాయి.

# హైదరాబాద్ టెకీలకు తప్పని ట్రాఫిక్ తిప్పలు!

**మన ప్రజాగళం న్యూస్ హైదరాబాద్ :** ఒకప్పుడు ట్రాఫిక్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న బెంగళూరు, ఢిల్లీ నగరాల స్థాయికి ఇప్పుడు హైదరాబాద్ కూడా చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది. హైదరాబాద్ ఐటీ రంగం గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ విస్తరణతో జెట్ స్పీడ్‌తో దూసుకుపోతోంది. అయితే, ఈ అభివృద్ధి వెనుక సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల ప్రయాణ కష్టాలు మాత్రం వర్ణనాతీతంగా మారుతున్నాయి. తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం, మన భాగ్యనగరంలో ఒక ఐటీ ఉద్యోగి ఆఫీసుకి వెళ్లి రావడానికే రోజుకు సగటున రెండు గంటల సమయాన్ని రోడ్లపైనే గడిపేస్తున్నారు. ఒకప్పుడు ట్రాఫిక్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న బెంగళూరు, ఢిల్లీ నగరాల స్థాయికి ఇప్పుడు హైదరాబాద్ కూడా చేరుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

**ఐటీ ఉద్యోగి.. రోడ్డుపైనే సగం జీవితం:**

హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. కానీ, ఇదే సమయంలో ఐటీ కారిడార్‌లలో ట్రాఫిక్ సమస్యలు జటిలమవుతున్నాయి. ఇక ఒక ఐటీ ఉద్యోగి ఆఫీసుకి చేరుకోవడానికి ఒకవైపు ప్రయాణానికే సగటున 59.5 నిమిషాలు పడుతోందని తాజా నివేదిక వెల్లడించింది. అంటే రోజుకు దాదాపు రెండు గంటల సమయం కేవలం ప్రయాణానికే సరిపోతోంది. ఉదయాన్నే ఫ్రెష్‌గా ఆఫీసుకి వెళ్లాల్సిన టెకీలు, ట్రాఫిక్ పుణ్యమా అని ఆఫీసు చేరేసరికే అలసిపోతున్నారు.

**బెంగళూరు, ఢిల్లీకి గట్టి పోటీ:**

ఒకప్పుడు ట్రాఫిక్ జామ్‌లు అంటే మనకు బెంగళూరు, ఢిల్లీ నగరాలే గుర్తొచ్చేవి. కానీ ఇప్పుడు మన హైదరాబాద్ కూడా ఆ జాబితాలోకి చేరిపోయింది. బెంగళూరు మరియు ఢిల్లీలో ప్రయాణ సమయం సగటున 67.5 నిమిషాలుగా ఉంటే, హైదరాబాద్ కూడా ఆ స్థాయికి చేరువలో ఉండటం గమనార్హం. మాదాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో సాయంత్రం వేళల్లో కిలోమీటరు దూరం వెళ్లాలన్నా అరగంట పట్టే పరిస్థితి నెలకొంది. దీనివల్ల ఉద్యోగుల వ్యక్తిగత జీవితంపై తీవ్ర ప్రభావం పడుతోంది.

**పెరిగిన పని ఒత్తిడి.. తగ్గిన విశ్రాంతి:**

రోజుకు రెండు గంటల పాటు ట్రాఫిక్‌లో వాహనాలు నడపడం వల్ల ఉద్యోగుల్లో మానసిక ఒత్తిడి, శారీరక అలసట పెరుగుతున్నాయి. ఆఫీసులో 8 నుండి 9 గంటల పని, దానికి తోడు ఈ ప్రయాణ కష్టాలు తోడైతే, ఇంటికి వెళ్ళాక కుటుంబంతో గడపడానికి సమయం దొరకడం లేదు. ఈ కారణం చేతనే చాలామంది టెకీలు మళ్ళీ 'వర్క్ ఫ్రమ్ హోమ్' లేదా 'హైబ్రిడ్ మోడల్' వైపు మొగ్గు చూపుతున్నారు. మెట్రో రైలు అందుబాటులో ఉన్నా, లాస్ట్ మైల్ కనెక్టివిటీ లేకపోవడం వల్ల చాలామంది సొంత వాహనాలనే ఆశ్రయిస్తున్నారు.

**పరిష్కారం ఎక్కడ?:**

హైదరాబాద్ ఐటీ రంగాన్ని మరింత బలోపేతం చేయాలంటే కేవలం కంపెనీలను తీసుకురావడమే కాదు, మౌలిక సదుపాయాలను కూడా మెరుగుపరచాల్సిన అవసరం ఉంది. ఫ్లైఓవర్లు, లింక్ రోడ్లు నిర్మిస్తున్నప్పటికీ పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అవి సరిపోవడం లేదు. భవిష్యత్తులో ఈ ప్రయాణ సమయాన్ని తగ్గించకపోతే, టెకీల ఉత్పాదకత దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రభుత్వాలు, ఐటీ సంస్థలు కలిసి ప్రత్యామ్నాయ రవాణా మార్గాలను ప్రోత్సహిస్తే తప్ప ఈ ట్రాఫిక్ పద్మవ్యూహం నుండి టెకీలకు విముక్తి లభించదు.

# మద్యం మత్తులో ఉన్న భార్య భర్త మాటలకు గొడ్డలికి పని చెప్పింది!

**మన ప్రజాగళం న్యూస్ :** సాధారణంగా భర్తలకు ఉన్న తాగుడు అలవాటు వల్ల భార్యలు ఇబ్బంది పడుతున్నారనే ఘటనలు చోటు చేసుకుంటున్న సంగతి తెలిసిందే! తన భర్త తాగి వచ్చి తనను తొడుతున్నాడని, కొడుతున్నాడని చాలా మంది భార్యలు ఫిర్యాదు చేస్తుంటారు. ఈ క్రమంలో తాజాగా దీనికి పూర్తి రివర్స్ ఘటన ఒకటి చోటు చేసుకుంది. తాగి ఇంటికి వచ్చిన భార్యను భర్త ప్రశ్నించగా.. ఆమె గొడ్డలికి పని చెప్పింది! అవును.. మీరు చదివింది నిజమే! కాలం మారిందని సరిపెట్టుకున్నా.. లేచింది నిద్ర లేచింది మహిళా లోకం అనే పాటను గుర్తు తెచ్చుకున్నా.. తాజాగా జరిగిన ఘటన సంచలనంగా మారింది. ఇందులో భాగంగా... ఫుల్ గా తాగి ఇంటికి వచ్చిన భార్యను చూసిన భర్త... ఇలా నువ్వు తాగి ఇంటికి వస్తే, వంట ఎవరు చేస్తారు అని ప్రశ్నించడంతో.. అతని లైఫ్ అక్కడితో ముగిసింది!వివరాల్లోకి వెళ్తే... ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో గల బితూర్ లో నివశించే బిటోలా దేవికి పెద్ద కుమారుడు రవిశంకర్ ఉన్నాడు. అతనికి 2019లో వివాహమవ్వగా.. తన భార్య వీరాంగన, ఇద్దరు పిల్లలతో కలిసి విడిగా నివసిస్తున్నాడు. మరోవైపు అతని తల్లి బిటోలా దేవి మిగిలిన కుటుంబ సభ్యులతో కలిసి విడిగా నివసిస్తుంది. ఈ క్రమంలో... బుధవారం నాడు తన కోడలు వీరాంగన, పాంకిలోని తన సోదరీమణుల ఇంటికి వెళ్లిందని బిటోలా చెప్పింది. ఆమె అక్కడి నుండి తాగి ఇంటికి తిరిగి వచ్చింది. ఈ సమయంలో కొడుకు రవిశంకర్.. ఆమె తాగుడును వ్యతిరేకిస్తూ.. "నువ్వు పిల్లలను ఇంట్లో వదిలి నీ సోదరీమణుల ఇంటికి వెళ్ళావు.. నువ్వు తాగి తిరిగి వచ్చావు.. ఇంట్లో ఎవరు వంట చేస్తారు..?" అని ప్రశ్నించాడు. ఈ సమయంలో భార్యాభర్తల మధ్యా వాగ్వాదం మొదలైంది. దీంతో ఇంట్లో ఉంచిన గొడ్డలితో తన భర్తపై దాడి చేయడం ప్రారంభించింది వీరాంగన. ఈ సమయంలో ఆమె అతనిపై గొడ్డలితో పదే పదే నరికింది. దీంతో.. అతను నేలపై పడిపోయాడు. ఆ గదంతా రక్తం చిమ్మింది. ఈ సమయంలో.. తన భర్త ప్రమాదంలో ఉన్నాడని అత్తగారు బిటోలా దేవికి చెప్పింది ఈ కోడలు. దీంతో.. హుటాహుటున పెద్ద కొడుకు నివాసం వద్దకు వచ్చిన బిటోలా దేవి, ఇతర కుటుంబ సభ్యులు.. రవిశంకర్ ను హుటాహుటున ఆస్పత్రికి తరలించారు. ఈ సమయంలో అక్కడ చికిత్స పొందుతూ రవిశంకర్ మరణించాడు. ఇంతలో అత్తగారు ఇంటికి తిరిగి వచ్చినప్పుడు తన కోడలు నేలపై ఉన్న రక్తాన్ని శుభ్రం చేస్తూ కనిపించడంతో.. పోలీసులకు సమాచారం అందించింది. దీంతో.. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే.. తన భర్తకు ప్రమాదం జరిగిందని, బయట ఏదో జరిగిందని వీరాంగన బొంకే ప్రయత్నం చేసిందంట. అయితే.. అతడు బయట నుంచే గాయాలతో ఇంటికి వస్తే గుమ్మం ముందు కూడా రక్తం కనిపించేది కానీ.. బ్లడ్ ఇంట్లో మాత్రమే కనిపించింది.. గదంతా చిమ్మింది. దీంతో.. పోలీసులు కాస్త గట్టిగా విచారించడంతో అసలు నిజం బయటకు వచ్చింది.

## హెల్త్

# డిప్రెషన్ ప్రాణాలు తీస్తుంది



ఈ రోజులలో అందరికీ అన్నీ అందుబాటులో ఉన్నాయి. దాంతో విలాసవంతమైన జీవితం అందరూ గడుపుతున్నారని అన్నీ ఆస్వాదిస్తున్నారు అని భావించడం జరుగుతోంది. కానీ ఈ ఆధునిక సదుపాయాలు కానీ స్మార్ట్ ఫోన్ల యుగం కానీ ఈ అంది వచ్చిన సాంకేతికత కానీ మనిషిని ఒంటరిగా మార్చేస్తోంది. ఒక్కడిగా చేసి పారేస్తోంది. దాంతో సమస్యలు ఎదురైనపుడు ధైర్యంగా ఎదుర్కోలేక డిప్రెషన్ కి లోను అవుతున్నారు. పది మందికి చెప్పుకోవడం నామోషీగా భావిస్తున్న వారూ ఉన్నారు. దాంతో ఈ డిప్రెషన్ ఎంతటి స్థాయికి తీసుకుని వెళ్తోంది అంటే ఏకంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అర్ధాంతరంగా తనువులు చాలిస్తున్నారు.ఎవరికైనా డిప్రెషన్ అన్నది ఉంటే కనుక అది తేలికగా తీసుకునే విషయం కానే కాదు, వారు సాధారణ మనుషుల మాదిరిగా అసలు ఉండలేరు, వారు అందరిలో ఉన్నా ఒంటరిగా కనిపిస్తారు, ఇక వారి ఆలోచనలు వారి తీరు వారి బాడీ లాంగ్వేజ్ అంతా ప్రత్యేకంగా కనిపిస్తుంది. జాగ్రత్తగా చూస్తే కనుక వారు చాలా తేడాగా కనిపిస్తారు. ఈ విషయంలో వారి లక్షణాలను వారి వైఖరిని గమనించి దారికి తెచ్చే ప్రయత్నం చేయకపోతే మాత్రం ఆత్మహత్యలు చేసుకుంటారు. ఆ కడుపుకోతతో కుటుంబాలని నిండా విషాదంలో ముంచేస్తారుచాలా మంది డిప్రెషన్ ని తేలికగా తీసుకుంటారు కానీ మానసిక వైద్య నిపుణులు చెప్పేది ఏంటి అంటే అది చాలా సీరియస్ వ్యవహారం అని. డిప్రెషన్ అనేది తీవ్రమైన జబ్బుగా పరిగణిస్తారు. ఇది సాధారణ మానసిక రుగ్మతగా మొదలై ఆ తరువాత తీవ్ర స్థాయికి చేరుకుంటుంది. దీని లక్షణాలు ఎలా ఉంటాయి అంటే డిప్రెషన్ లో కూరుకుపోయిన వ్యక్తి ఎపుడూ విచారంతో ఉంటాడు, అంతే కాదు ఏ విషయం అయినా ఆసక్తి కోల్పోవడం జరుగుతుంది. అంతే కాదు మనిషిలో ఉత్సాహం శక్తి కాంతి ఇవన్నీ ఒక్కోటిగా తగ్గడం జరుగుతాయి. వీటిని ప్రాథమిక లక్షణాలు గా భావించి వారికి మొదట్లోనే సరైన కౌన్సిలింగ్ ఇప్పిస్తే కనుక ప్రమాదం బారి నుంచి బయటపడతారు. డిప్రెషన్ ఎందుకు : నిజానికి డిప్రెషన్ అని అంతా అంటూ ఉంటారు, ఇది ఎందుకు వస్తుంది అన్నది కూడా చూస్తే చాలా విషయాలు తెలుస్తాయి. మనిషి మెదడులో ఎన్నో ఆలోచనలు తిరుగుతూ ఉంటాయి. ఇక మెదడులో అనేక రసాయనాలు రిలీజ్ అవుతాయి. అయితే ఆయా రసాయనాల అసమతుల్యతతో డిప్రెషన్ అన్న దానికి బీజం పడుతుంది. అంతే కాదు హార్మోన్లలో మార్పులు కూడా స్టార్ట్ అవుతాయి. అలా వారి ఆలోచనలు ప్రవర్తన అన్నీ కలసి వేరేగా ఉంటూ ఏకంగా శారీరక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.చాలా మంది తాము కోరుకున్నది జరగకపోతే నిరాశకు లోను అవుతారు. అందరిలో తాము ఒక్కరిమే వెనకబడిపోతున్నామన్న భావనకు గురి అవుతారు అలా నిరాశ మొదటి మెట్టుగా స్టార్ట్ అయి అది కాస్తా నెగిటివ్ ఆలోచనలకు దారి తీస్తుంది. తాను ఒక వైపు మొత్తం సమాజం మరో వైపు అన్న భావన పెంచుకుంటారు దనతో వారి నిరంతరం ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడతారు. తరచుగా భావోద్వేగానికి గురి అవుతారు. వారిలో ఎక్కువగా చిరాకు నిరాశ కనిపిస్తాయి. తమకు ఈ లోకంలో విలువ లేదని భావిస్తూంటారు. జీవితం అంతా శూన్యత ఆవహించింది అని మధన పడుతూంటారు. ఈ కారణాల వల్ల కూడా : ఇదిలా ఉంటే శారీరక లేదా మానసికంగా వేధింపులకు గురి అయినా అలాగే లైంగిక వేధింపుల బారిన పడినా ఇక తమకు ఎంతో ప్రియమైన వ్యక్తిని కోల్పోవడం జరిగినా అలాగే తీవ్రమైన ఆర్థిక సమస్యలు చుట్టుముట్టినా అదే విధంగా మోయలేని ఒత్తిడితో కూడిన జీవితం సాగిస్తున్నా ఇవన్నీ కూడా డిప్రెషన్ కి దారి తీస్తాయి. అంతే కాదు దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడే వారు కూడా డిప్రెషన్ లోకి వెళ్తారు పదే పదే ఆలోచనలు : ఈ విధంగా డిప్రెషన్ కి గురి అయిన వారు పదే పదే ఆత్మ హత్యల గురించే ఆలోచిస్తూంటారు. తాము ఈ లోకం వీడిపోవాలని అనుకుంటారు. తమ బాధలను ఎవరితోనూ పంచుకోరు. ఎందుకంటే వారు అంతా తమకు వ్యతిరేకులను తమ బాధ తీర్చలేరని భావించడమే కారణం. అంతే కాకుండా తక్కువగా నిద్ర పోతారు, దేని మీద ఫోకస్ పెట్టలేరు, ఈ జన్మ తమకు వేస్ట్ అన్న మాటలను కూడా మాట్లాడుతూంటారు. అత్యధిక శాతం ఆత్మహత్యలు : ఈ దేశంలో జరిగే ఆత్మహత్యలలో నూటికి అరవై నుంచి అరవై అయిదు శాతం డిప్రెషన్ వల్లనే జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. తమకు ఈ జీవితం చాలు అని అనుకుంటూ ఆ వైపుగా వీరు అడుగులు వేస్తూంటారు. తమకు చావు మాత్రమే పరిష్కారం అని అక్కడే తమకు స్వాంతన కలుగుతుందని భావిస్తారు. అంతే కాదు వీరిలో మరో ఆలోచన కూడా ఉంటుంది. ఈ జన్మ ఇక్కడితో స్టాప్ బటన్ నొక్కి ఆపేస్తే తమకు నచ్చిన విధంగా అన్నీ కలసి వచ్చిన విధంగా మరో కొత్త జన్మ ఉంటుందని దాని కోసం ఈ జీవితం ముగించడమే బెస్ట్ అని చాలా గట్టిగా తీర్మానించుకుని మరీ ఆంత్య హత్యలు చేసుకుంటారు అని నిపుణులు చెబుతారు. మొదట్లోనే ఆపితేనే : డిప్రెషన్ లక్షణాలు కనుక ఎవరికైనా ఉంటే వారిని మొదట్లోనే ఆపే ప్రయత్నం చేయాలి, అసలు ఒంటరిగా ఉంచకూడదు, సరైన కౌన్సిలింగ్ ఇప్పించాలి. వారితో పాటుగానే ఉంటూ నిరాశ నుంచి బయటపడేలా చేయాలి అని అంటున్నారు. ఈ వ్యాధి తీవ్రమైన సందర్భాలలో ప్రత్యేకమైన మానసిక ఆరోగ్య సంరక్షణ చర్యలు కూడా చేపట్టాలి. అంత కాదు వారి జీవన శైలిలో మార్పు తేవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో దినచర్యను మొదలెట్టేలా చూడాలి. ఇతరులతో సన్నిహితంగా ఉండటం అన్నది తెలియజేయాలి. మద్యపానానికి దూరంగా ఉండటంతో పాటు ఒంటరితనానికి బైబై చెప్పేలా వారిని మార్చాలి. ఇక ఈ తరహా లక్షణాలతో ఎవరైనా ఇబ్బంది పడుతుంటే వారిని వెంటనే మానసిక నిపుణుల వద్దకు చేర్చే ప్రయత్నం చేస్తే కనుక వారు కూడా మామూలు మనుషులు అవుతారు.

# భారత్‌లో రాష్ట్రాల సగటు ఆయుష్షు..



### - తెలుగు రాష్ట్రాల సంగతేంటి?

మనం ఎంత సంపాదించాము అనేదాని కంటే.. ఎంత కాలం ఆరోగ్యంగా బ్రతికామనేదే ముఖ్యం.. తాజాగా భారత ప్రభుత్వం విడుదల చేసిన 'సగటు ఆయుష్షు' గణాంకాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ఈ లిస్ట్‌లో కేరళ అగ్రస్థానంలో నిలవగా, తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఎలా ఉంది? ఏయే రాష్ట్రాల్లో జీవన ప్రమాణాలు మెరుగ్గా ఉన్నాయి? మీ రాష్ట్రం ఈ జాబితాలో ఎక్కడ ఉందో తెలుసుకోవాలనుందా? అయితే ఈ వివరాలు చూసేయండి..

**కేరళ టాప్.. హిమాచల్ భేష్:**

భారతదేశంలో అత్యధిక సగటు ఆయుష్షు కలిగిన రాష్ట్రంగా కేరళ 75.1 ఏళ్లతో మొదటి స్థానంలో నిలిచింది. అక్కడి మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు, అక్షరాస్యత దీనికి ప్రధాన కారణాలు. ఆ తర్వాతి స్థానాల్లో హిమాచల్ ప్రదేశ్ (74.4), జమ్మూ కాశ్మీర్ (74.4) ఉండటం విశేషం. చల్లని వాతావరణం, కాలుష్యం తక్కువగా ఉండటం కూడా ఈ కొండ ప్రాంత ప్రజలు ఎక్కువ కాలం జీవించడానికి సహకరిస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ కూడా 74.2 ఏళ్లతో టాప్ ర్యాంకుల్లోనే ఉండటం గమనార్హం.

**తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఏంటి?:**

ఇక మన తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ దాదాపు ఒకే స్థాయిలో ఉన్నాయి. తెలంగాణలో సగటు ఆయుష్షు 70.8 ఏళ్లుగా ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో 70.7 ఏళ్లుగా నమోదైంది. అంటే జాతీయ సగటుకు దగ్గరగా మనం ఉన్నామన్నమాట. తమిళనాడు (73.4), మహారాష్ట్ర (72.8) వంటి పొరుగు రాష్ట్రాలు మనకంటే కొంచెం మెరుగైన స్థితిలో ఉన్నాయి. ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో మార్పులు చేసుకుంటే మన ఆయుష్షు కూడా పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

**వెనుకబడిన రాష్ట్రాల్లో అసలు కారణాలు:**

ఈ జాబితాలో ఛత్తీస్‌గఢ్ 64.6 ఏళ్లతో అందరికంటే చివరన నిలిచింది. మధ్యప్రదేశ్ (67.6), ఉత్తరప్రదేశ్ (68.0) వంటి రాష్ట్రాలు కూడా తక్కువ ఆయుష్షు కలిగిన జాబితాలో ఉన్నాయి. ఇక్కడ మాతా శిశు మరణాలు ఎక్కువగా ఉండటం, పోషకాహార లోపం మరియు గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు అందకపోవడం వంటివి సగటు ఆయుష్షు తగ్గడానికి ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. అభివృద్ధి చెందుతున్నా, ఆరోగ్య రంగంలో ఈ రాష్ట్రాలు ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది.

**ఆయుష్షు పెరగాలంటే ఏం చేయాలి?:**

కేవలం ప్రభుత్వం ఇచ్చే డేటా మాత్రమే కాదు, మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. గుజరాత్, రాజస్థాన్, కర్ణాటక వంటి రాష్ట్రాలు 70 ఏళ్ల మార్కు వద్ద ఉన్నాయి. మెరుగైన వైద్యం అందరికీ అందుబాటులోకి రావడం, స్వచ్ఛమైన తాగునీరు, కాలుష్య నియంత్రణ వంటివి ప్రజల ఆయుష్షును పెంచుతాయి. బ్రతికే రోజుల్లో కూడా రాష్ట్రాల మధ్య ఈ పోటీ ఆరోగ్యకరమైనదే! ఏ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందో, ఆ రాష్ట్ర ప్రజలు అంత ఎక్కువ కాలం చిరునవ్వుతో జీవిస్తారు అన్నది నిపుణుల మాట.

## బిజినెస్

# రూపాయికి చికిత్స చేసిన ఆర్బీఐ..




– డాలర్ పోటీపడి మరీ పెరిగిన ఇండియన్ కరెన్సీ..

అంతర్జాతీయంగా యుద్ధ మేఘాలు కమ్ముకొని, ముడి చమురు ధరలు మండుతున్న తరుణంలో మన రూపాయి విలువ రికార్డు స్థాయి పతనానికి చేరుకోవడం దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక పెద్ద పరీక్షగా మారింది. అయితే, సోమవారం (మార్చి 30) భారతీయ రిజర్వ్ బ్యాంక్ తీసుకున్న ఒక సాహసోపేతమైన నిర్ణయం రూపాయికి ఊపిరి పోసింది. ఒక్కరోజే 130 పైసల భారీ లాభంతో, డాలరుతో పోలిస్తే రూపాయి 93.59 వద్ద నిలవడం ఇన్వెస్టర్లలో కొత్త ఆశలు చిగురింపజేసింది. కేవలం మార్కెట్ ఒడిదుడుకులు మాత్రమే కాదు, బ్యాంకుల 'ఊహాజనిత కార్యకలాపాల' వల్ల రూపాయి పతనమవుతోందని గుర్తించిన ఆర్‌బీఐ, కఠిన నిబంధనలతో రంగంలోకి దిగింది. రూపాయికి కలిగిన ఈ తాత్కాలిక ఊరట, ఆర్బీఐ నిర్ణయంపై క్షుణ్ణంగా పరిశీలిస్తే..

**ఆర్‌బీఐ ఏం చేసిందంటే..?**

రూపాయి విలువ పడిపోవడానికి కేవలం అంతర్జాతీయ కారణాలే కాదు.., కొన్ని బ్యాంకులు చేస్తున్న ఆర్బిట్రేజ్ ట్రేడింగ్ కూడా కారణమని ఆర్‌బీఐ గుర్తించింది. ఆన్‌షోర్ డెలివరబుల్ మార్కెట్‌లో బ్యాంకులు తమ నెట్ ఓపెన్ పొజిషన్ ను వి100 మిలియన్లకు మించరాదని ఆర్‌బీఐ ఆదేశించింది. ఈ నిబంధన వల్ల ప్రైవేట్, విదేశీ బ్యాంకులు తాము అక్రమంగా నిర్వహిస్తున్న దాదాపు వి18 బిలియన్ల ట్రేడ్‌లను సెటిల్ చేయాల్సి వచ్చింది. దీనివల్ల ఒక్కసారిగా మార్కెట్లోకి డాలర్ల సరఫరా పెరిగి, రూపాయి విలువ పెరిగింది. ఏప్రిల్ 10 లోగా ఈ ప్రక్రియ పూర్తి కావాలని గడువు విధించడం రూపాయికి రక్షణ కవచంలా మారింది. ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం మొదలైనప్పటి నుంచి రూపాయి దశ తిరగబడింది. యుద్ధం వల్ల అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగాయి. భారత్ తన చమురు అవసరాల కోసం అధిక మొత్తంలో డాలర్లను ఖర్చు చేయాల్సి రావడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగింది. యుద్ధ సమయాల్లో పెట్టుబడిదారులు రిస్క్ తీసుకోకుండా తమ సొమ్మును సురక్షితమైన 'డాలర్' వైపు మళ్లించారు. దీనివల్ల డాలర్ బలపడి, ఆసియాలోనే అత్యంత బలహీనమైన కరెన్సీలలో ఒకటిగా రూపాయి 4 శాతం మేర పతనమైంది. మార్చి 27న రికార్డు స్థాయిలో 94.85 కి పడిపోవడం దేశ ఆర్థిక భద్రతకు హెచ్చరికగా నిలిచింది.

**తాత్కాలిక ఉపశమనమేనా? – నిపుణుల హెచ్చరిక!**

సి.ఆర్. ఫారెక్స్ అడ్వైజరీ ఎండీ అమిత్ పాబరీ అభిప్రాయం ప్రకారం, ఆర్‌బీఐ తీసుకున్న ఈ చర్యలు కేవలం 'కృత్రిమ డిమాండ్'ను మాత్రమే తగ్గిస్తాయి అన్నారు. ఒకవేళ యుద్ధ ఉద్రిక్తతలు ఇంకా పెరిగినా లేదంటే అమెరికా డాలర్ అంతర్జాతీయంగా మరింత బలపడినా, మళ్లీ రూపాయిపై ఒత్తిడి తప్పదని చెప్తున్నారు. ఆర్‌బీఐ ఇప్పటికే స్పాట్, ఆఫ్‌షోర్ మార్కెట్లలో జోక్యం చేసుకొని రూపాయికి మద్దతునిస్తోంది. కానీ ఇది దీర్ఘకాలిక పరిష్కారం కాదని, ప్రాథమిక ఆర్థిక మార్పులు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

**రూపాయి భవిష్యత్తు!**

రూపాయి బలంగా ఉండాలంటే కేవలం ఆర్‌బీఐ నిబంధనలు సరిపోవు, మన ఆర్థిక మూలాలు కూడా బలంగా ఉండాలి. విదేశీ వస్తువులపై, ముఖ్యంగా చమురు, ఎలక్ట్రానిక్ వస్తువుల దిగుమతులపై ఆధారపడడం తగ్గించుకోవాలి. మేక్ ఇన్ ఇండియా వంటి పథకాల ద్వారా మన ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్లోకి పంపాలి. విదేశీ మారక ద్రవ్యం నిల్వలు పెరిగినప్పుడే రూపాయి డాలర్ ముందు తల ఎత్తుకుని నిలబడగలదు.సోమవారం నాటి 130 పైసల లాభం ఒక సానుకూల సంకేతం అయినప్పటికీ, రూపాయికి గండం గట్టెక్కినట్లు కాదు. యుద్ధ పరిస్థితులు, గ్లోబల్ మార్కెట్ ఒడిదుడుకులు రూపాయిని ఎటువైపు తీసుకెళ్తాయో చూడాలి. ఆర్‌బీఐ అప్రమత్తంగా ఉండి స్పెక్యులేటివ్ కార్యకలాపాలను అరికట్టడం వల్ల రూపాయి విపరీతంగా పడిపోకుండా అడ్డుకోగలిగింది. దేశ ఆర్థిక వ్యవస్థ శక్తివంతంగా మారాలంటే రూపాయి బలపడడం అత్యంత కీలకం.

# యుద్ధంతో భారత్‌కు నష్టం..

### - ఆ దేశాలకు లాభాల పంట!



ఇరాన్–అమెరికా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు ఇప్పుడు కేవలం సైనిక పరిమితుల్లోనే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. పశ్చిమాసియాలో అమెరికా చేపట్టిన చర్యలు.. హార్మూజ్ జలసంధి మూసివేత భయాలు గ్లోబల్ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. క్రూడ్ ఆయిల్ ధరలు వేగంగా పెరుగుతుండటంతో ఆయిల్ దిగుమతులపై ఆధారపడిన దేశాలు భారీ ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా భారత్, యూరోపియన్ యూనియన్, యూకే, జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలు ఈ సంక్షోభానికి ప్రధాన బాధితులుగా మారాయి.భారత్‌పై ఈ ప్రభావం మరింత తీవ్రంగా కనిపిస్తోంది. దేశం తన ఇంధన అవసరాల్లో సుమారు 85 శాతం దిగుమతులపైనే ఆధారపడటం వల్ల క్రూడ్ ధరల పెరుగుదల నేరుగా ఆర్థిక వ్యవస్థపై భారం మోపుతోంది. ప్రతి బ్యారెల్‌కు 10 డాలర్లు పెరిగితే దేశానికి 12 నుంచి 18 బిలియన్ డాలర్ల అదనపు భారంగా మారుతోంది. ఇప్పటికే నెలరోజుల్లోనే దిగుమతి బిల్లు 42 బిలియన్ డాలర్ల వరకు పెరిగినట్లు అంచనా. రూపాయి విలువ కూడా భారీగా పడిపోయి డాలర్ ముందు బలహీనపడుతోంది. దీంతో విదేశీ మారక నిల్వలు తగ్గిపోవడం, దిగుమతి ఖర్చులు పెరగడం వంటి సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయి.ఇంధన ధరల పెరుగుదల దేశీయ ఆర్థిక వ్యవస్థను కూడా కుదిపేస్తోంది. జీడీపీ వృద్ధి రేటు సుమారు 0.5 శాతం తగ్గే అవకాశముండగా.. ద్రవ్యోల్బణం 30 నుంచి 40 బేస్ పాయింట్లు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఆటోమొబైల్, ఏవియేషన్, పెయింట్స్ వంటి రంగాలు ఎక్కువగా ఇంధనంపై ఆధారపడటం వల్ల ఈ రంగాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.ఇక ఈ సంక్షోభం వల్ల కొన్ని దేశాలు మాత్రం లాభాలను ఆర్జిస్తున్నాయి. ముఖ్యంగా రష్యా ఈ పరిస్థితిని పూర్తిగా వినియోగించుకుంటోంది. భారత్‌కు రష్యన్ చమురు అమ్మకాలు గణనీయంగా పెరగడంతో ఒక్క నెలలోనే సుమారు 5 బిలియన్ డాలర్ల అదనపు ఆదాయం పొందింది. అమెరికా, కెనడా, నార్వే వంటి దేశాలు కూడా ఇంధన ఎగుమతుల ద్వారా నెలకు 3 నుంచి 5 బిలియన్ డాలర్ల వరకు అదనపు లాభాలు ఆర్జిస్తున్నాయి. చైనా కూడా రష్యా నుంచి తక్కువ ధరలకు చమురు కొనుగోలు చేస్తూ ఈ పరిస్థితిని తనకు అనుకూలంగా మార్చుకుంటోంది.ఆశ్చర్యకరంగా యుద్ధంలో నేరుగా ఉన్న ఇరాన్ కూడా లాభపడుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ధర 100 డాలర్లు దాటడంతో ఇరాన్ తన చమురును తక్కువ డిస్కౌంట్‌తో విక్రయిస్తూ ఆదాయాన్ని పెంచుకుంటోంది. రోజువారీ ఆదాయం రెట్టింపు అయ్యిందని అంచనాలు సూచిస్తున్నాయి.ఇక యూరోపియన్ దేశాలు కూడా భారీ నష్టాలను ఎదుర్కొంటున్నాయి. జర్మనీ, ఇటలీ వంటి పారిశ్రామిక దేశాల్లో ఇంధన వ్యయం 30 శాతం వరకు పెరిగింది. జపాన్, సౌత్ కొరియా వంటి దేశాలు దాదాపు పూర్తిగా దిగుమతులపై ఆధారపడటం వల్ల వారి పరిశ్రమలు దెబ్బతింటున్నాయి. యూకేలో కూడా బ్రెక్సిట్ తర్వాత ఇంధన భద్రత సమస్యలు మరింత తీవ్రతరమయ్యాయి.మొత్తంగా చూస్తే ఇరాన్––అమెరికా యుద్ధం ఒక ఆర్థిక యుద్ధంగా మారింది. ఈ సంక్షోభాన్ని సృష్టించిన దేశాలు, ఇంధన ఎగుమతిదారులు లాభపడుతుండగా.. భారత్‌లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు భారీ నష్టాలను మోస్తున్నాయి. ఈ పరిస్థితులు కొనసాగితే ప్రపంచ ఇంధన మార్కెట్‌లో శాశ్వత మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# బాలయ్య బ్యూటీకి అవమానం..



సినిమా తారలు కనిపిస్తే చాలు ఒక సెల్ఫీ దిగాలని, కనీసం ఒక్కసారైనా వారిని తాకాలని అభిమానులు ఆరాటపడుతుంటారు. అయితే ఈ అభిమానం కొన్నిసార్లు హద్దులు దాటి హీరోయిన్లకు చేదు అనుభవంగా మారుతోంది. తాజాగా 'వీరసింహారెడ్డి' ఫేమ్ హనీ రోజ్ ఒక షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ఆకతాయిల వల్ల తీవ్ర ఇబ్బందికి గురయ్యారు. సెల్ఫీల వంకతో ఆమెను అసభ్యంగా తాకుతూ కొందరు ప్రవర్తించిన తీరు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ కావడంతో పాటు సెలబ్రిటీల భద్రతపై ఆందోళన కలిగిస్తోంది. ఆ వివరాలు చూద్దాం..

**కోజికోడ్‌లో చేదు అనుభవం:**

మలయాళ నటి హనీ రోజ్ కేరళలోని కోజికోడ్‌లో ఒక ప్రముఖ జ్యూవెలరీ షాపును ప్రారంభించడానికి వెళ్లిన సమయంలో ఈ ఘటన జరిగింది. ఆమెను చూడటానికి జనం భారీగా తరలిరావడంతో అక్కడ విపరీతమైన తోపులాట జరిగింది. ఈ క్రమంలో కొందరు ఆకతాయిలు హనీ రోజ్‌తో సెల్ఫీలు తీసుకునే వంకతో ఆమెకు అతి సమీపంలోకి వచ్చి అసభ్యంగా ప్రవర్తించారు. ఆమె నడుముపై, చేతులతో తాకుతూ ఇబ్బంది పెట్టడంతో ఆమె తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. జనం మధ్యలో ఉండటంతో ఆమె ఏమీ అనలేక సైలెంట్‌గా అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

**హద్దులు దాటుతున్న అభిమానం:**

సెలబ్రిటీలను చూడాలనే ఉత్సాహం ఉండొచ్చు కానీ, వారి వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించడం అస్సలు సభ్యత అనిపించుకోదు. హనీ రోజ్‌కు ఎదురైన ఈ అనుభవం చూస్తుంటే బహిరంగ ప్రదేశాల్లో హీరోయిన్లకు రక్షణ కరువవుతోందని స్పష్టమవుతోంది. ఇక దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో, నెటిజన్లు ఆ ఆకతాయిల ప్రవర్తనపై తీవ్రంగా మండిపడుతున్నారు. అభిమానం పేరుతో ఇలాంటి పనులు చేయడం వల్ల సినిమా తారలు బయటకు రావడానికే భయపడే పరిస్థితి వస్తోంది.

**గతంలోనూ ఇలాంటి ఘటనలే:**

కేవలం హనీ రోజ్ మాత్రమే కాదు, గతంలో నిధి అగర్వాల్, రష్మీ గౌతమ్ వంటి వారికి కూడా ఇలాంటి చేదు అనుభవాలే ఎదురయ్యాయి. షాపింగ్ మాల్స్ లేదా ఈవెంట్లకు వెళ్ళినప్పుడు జనం ఒక్కసారిగా మీద పడటం వల్ల బాడీగార్డ్స్ ఉన్నా నియంత్రించడం కష్టమవుతోంది. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో కొందరు కావాలనే అసభ్యంగా తాకడానికి ప్రయత్నిస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఇలాంటి ప్రవర్తన వల్ల సదరు హీరోయిన్లు మానసికంగా ఎంతో వేదనకు గురవుతుంటారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నిర్వాహకులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కేవలం బౌన్సర్లను నమ్ముకోకుండా, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో కొత్త పద్ధతులను అనుసరించాలి. అభిమానులు కూడా తమ అభిమానాన్ని గౌరవప్రదంగా చాటుకోవాలి కానీ, పక్కవారిని ఇబ్బంది పెట్టేలా ఉండకూడదు. సెలబ్రిటీల ప్రైవసీని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

# వెల్ నోన్ భామలు పెళ్లాడేదెప్పుడు?



వివాహం విషయంలో ఎవరి వ్యక్తిగత అభిప్రాయాలు వారివి. పెళ్లి చేసుకోవాలా? సింగిల్ లైఫ్ నే లీడ్ చేయాలా? అన్నది వారి ఇష్టాల మీదనే ఆధారపడి ఉంటుంది. కానీ ప్రతీ ఒక్కరి జీవితంలో పెళ్లి ఎప్పుడు అనే టాపిక్ సహజంగా తలెత్తుతుంది. హీరో అయినా? హీరోయిన్ అయినా? ఈ ప్రశ్న ఎదురవ్వక తప్పదు. అలాంటి కొంత మంది వెల్ నోన్ భామలు కొందరున్నారు. వారింకా సింగిల్ లైఫ్ నే లీడ్ చేస్తున్నారు. ఓసారి ఆ వివరాల్లోకి వెళ్తే తమన్నా భాటియా, అనుష్క శెట్టి, త్రిష కృష్ణన్, అంజలి , పూజా హెగ్డే టాలీవుడ్ లో ఎంత ఫేమస్ అయ్యారో చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం వారి తెలుగు లోయాక్టివ్ గా సినిమాలు చేస్తున్నారా? లేదా? అన్నది పక్కన బెడితే నిత్యం నెట్టింట మాత్రం వారి పెళ్లి టాపిక్ తెరపైకి వస్తూనే ఉంటుంది.ఈ భామలంతా దశాబ్దన్నర కాలంగా తమ నటనతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే వీరిలో చాలామంది ఇప్పటికే 35 ఏళ్ల వయసు దాటినప్పటికీ ఇంకా ధాంపత్య జీవితంలోకి అడుగు పెట్టలేదు. త్రిష అనుష్క శెట్టి తెలుగు, తమిళ చిత్రసీమలో దశాబ్దాలుగా అగ్ర తారలుగా కొనసాగుతున్నారు. కెరీర్ పరంగా ఎన్నో మైలురాళ్లను అధిగమించారు. అనుష్క -బాహుబలి- సిని మాతోప్రపంచవ్యాప్త గుర్తింపు పొందింది. త్రిష తన గ్లామర్ , నటనతో ఇప్పటికీ యువ కథానాయికలకు గట్టి పోటీగా నిలుస్తుంది. ఈ క్రమంలో వారు ఎంచుకున్న వృత్తిపరమైన లక్ష్యాల కోసం చాలా కాలం పాటు వివాహాన్ని వాయిదా వేసారు. త్రిష కు ఓ బిజినెస్ మ్యాన్ తో నిశ్చితార్థం జరిగి మరీ క్యాన్సిల్ అయింది.

అప్పటి నుంచి పెళ్లి అనే టాపిక్ అమ్మడి వద్ద రావడం లేదు. వచ్చినా పెళ్లి తప్పకుండా చేసుకుంటాననే సమాధానమే వస్తుంది. అనుష్క విషయంలో అదే సన్నివేశం. ఇద్దరికీ ఇప్పటికే 40 లు దాటేసాయి. అనుష్క వయసు 44 కాగా, త్రిష వయసు 42 ఏళ్లు. తమన్నా విషయానికి వస్తే ప్రస్తుతం కెరీర్ పరంగా చాలా బిజీగా ఉంది. ఇంకొన్నళ్ల పాటు అవకాశాల పరంగా ఎలాంటి ఢోకా లేదు. తెలుగులో అవకాశాలు తగ్గితే హిందీలో అక్కడా తగ్గితే తమిళ్ అంటూ ఏదో భాషలో పని చేస్తూనే ఉంది. అలాగే వ్యక్తిగత జీవితం గురించి పంచుకోవడానికి ఏమాత్రం సంకోచించడం లేదు. ఇటీవల కాలంలో తమన్నా బంధాల గురించి బహిరంగంగానే మాట్లాడుతోంది.వివాహం ఎప్పుడు అనే ప్రశ్నకు మాత్రం సమయం వచ్చినప్పుడు చెబుతానని సమాధానం ఇస్తోంది. కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు ఇటువంటి నిర్ణయాలు తీసుకోవడం సాధారణమని పరోక్షంగా చెబుతుంటుంది. ఈ బ్యూటీ వయసు 36 ఏళ్లు. బాలీవుడ్ నటుడు విజయ్ వర్మతో కొన్నాళ్లు డేటింగ్ చేసింది. కానీ పెళ్లి వరకూ ఆ బంధాన్ని తీసు కెళ్లలేకపోయింది. అలాగే తెలుగు నటి అంజలి తమిళ సినిమాలతో బిజీగా ఉంది. ఈ బ్యూటీకి వయసు 40 సమీపిస్తోంది. ప్రస్తుతం 39 లో ఉంది. ఇంకా పెళ్లి అనే మాట అమ్మడి నోట రావడం లేదు. ప్రేమ వ్యవహారాల్లో అమ్మడి పేరు వినిపించింది చాలా అరుదు.మరి పెళ్లికి వ్యతిరేకమా? అంటే అలాంటిది లేదని సమయం వచ్చినప్పుడు తప్పకుండా చేసుకుంటాననే బధులిస్తుంది. మరో హీరోయిన్ ముంబై బ్యూటీ పూజాహెగ్డే వయసు 35 ఏళ్లు. ఈ బ్యూటీ నోట ఇంకా పెళ్లి అనే మాట రావడం లేదు. కెరీర్ ఆరంభంలో ఓ బాలీవుడ్ స్టార్ తో డేటింగ్ చేసిందనే వార్తలొచ్చాయి. ఆ తర్వాత తెలుగు సినిమాలతో బిజీ అవ్వడంతో మళ్లీ అలాంటి కథనాలు ఛాన్స్ ఇవ్వలేదు. పెళ్లి విషయంలో ఈ బ్యూటీ కూడా పాజిటివ్ గానే స్పందిస్తుంది.

# చెన్నైకి గట్టి ఎదురుదెబ్బ ధోనీ దూరం



ఐపీఎల్ సమరం మొదలవ్వడానికి ముందే ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు గుండెకాయ, లెజెండరీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గాయం కారణంగా టోర్నీ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడం అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. కేవలం ఆటగాడిగానే కాకుండా మైదానంలో ఒక వ్యూహకర్తగా, యువ ఆటగాళ్లకు మార్గదర్శిగా ధోనీ పోషించే పాత్ర అద్వితీయం. వికెట్ల వెనుక అతడు చేసే మ్యాజిక్, ఫీల్డింగ్ సెట్టింగ్‌లలో చూపే చాకచక్యం ఈసారి చెన్నై అభిమానులు మిస్ కానున్నారు.ధోనీ గైర్హాజరీ ఒక ఎత్తు అయితే మెరుపు బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ కూడా గాయపడటం మేనేజ్‌మెంట్‌కు తలనొప్పిగా మారింది. విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో మ్యాచ్ స్వరూపాన్నే మార్చగల బ్రెవిస్ లేకపోవడం మిడిల్ ఆర్డర్‌లో లోటును స్పష్టం చేస్తోంది. ఒకేసారి ఇద్దరు కీలక ఆటగాళ్లు అందుబాటులో లేకపోవడంతో జట్టు సమతుల్యత దెబ్బతినే ప్రమాదం ఉంది. గైక్వాడ్ భుజాలపై గురుతర బాధ్యత ఈ క్లిష్ట పరిస్థితుల్లో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ తన బ్యాటింగ్‌తోనే కాకుండా నాయకత్వంతోనూ జట్టును నడిపించాల్సి ఉంది. గైక్వాడ్ క్లాసిక్ ప్లేయర్ అయినప్పటికీ పవర్ ప్లేలో అతని నెమ్మదైన ఆరంభం కొన్నిసార్లు జట్టుపై ఒత్తిడి పెంచుతోంది. అందుకే ఈసారి అతను మరింత బాధ్యతాయుతంగా, వేగంగా ఆడాల్సిన అవసరం ఉంది.మిడిల్ ఆర్డర్‌లో సంజు శాంసన్, శివం దూబేల పాత్ర అత్యంత కీలకం కానుంది. స్పిన్నర్లను చీల్చిచెండాడడంలో దూబే సిద్ధహస్తుడు కాగా శాంసన్ తన అనుభవంతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టగలడు. వీరిద్దరూ ఫామ్‌లో ఉంటే చెన్నైకి భారీ స్కోర్లు సాధించడం కష్టమేమీ కాదు. యువ రక్తం.. కొత్త ఆశలు ధోనీ లేని లోటును భర్తీ చేసేందుకు వేలంలో భారీ ధరకు కొనుగోలు చేసిన వికెట్ కీపర్-బ్యాటర్ కార్తీక్ శర్మపై అందరి దృష్టి నెలకొంది. అలాగే యువ సంచలనాలు ఆయుష్ మాత్రే, సర్ఫరాజ్ ఖాన్, ఉర్విల్ పటేల్ తమకు దక్కే అవకాశాలను ఎలా మలుచుకుంటారో వేచి చూడాలి. వీరు గనుక క్లిక్ అయితే సీఎస్కే బెంచ్ స్ట్రెంత్ మరోసారి నిరూపితమవుతుంది బౌలింగ్ విభాగమే బలం బ్యాటింగ్‌లో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ బౌలింగ్ విభాగంలో చెన్నై చాలా పటిష్టంగా కనిపిస్తోంది. మాట్ హెన్రీ, జేమీ ఓవర్టన్, ఖలీల్ అహ్మద్, కాంబోజ్ ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. నూర్ అహ్మద్, అఖీల్ హుస్సేన్ వంటి ప్రపంచ స్థాయి స్పిన్నర్లు చెన్నై పిచ్‌లపై ప్రత్యర్థులను తిప్పలు పెట్టడం ఖాయం. తొలి పోరు.. రాజస్థాన్ రాయల్స్‌తో ఢీ! చెన్నై తన మొదటి మ్యాచ్‌లో బలమైన రాజస్థాన్ రాయల్స్ ను ఎదుర్కోనుంది. యశస్వి జైస్వాల్, సూర్యవంశీ, ధ్రువ్ జురెల్, షిమ్రాన్ హెట్‌మేయర్ వంటి హిట్టర్లను నియంత్రించడం చెన్నై బౌలర్లకు సవాలుతో కూడుకున్న పని ధోనీ వ్యూహాలు లేని మైదానంలో గైక్వాడ్ తన సేనను ఎలా నడిపిస్తాడో చూడాలి. గాయాలు, కీలక ఆటగాళ్ల గైర్హాజరీ చెన్నై ను ఇబ్బంది పెడుతున్నా.. ఒత్తిడిలో రాణించడం ఆ జట్టుకు అలవాటే. ' యువ ఆటగాళ్ల కసి తోడైతే చెన్నై మళ్లీ విజయపథంలోకి రావడం అసాధ్యమేమీ కాదు.

# డేవిడ్ వార్నర్ ఐపీఎల్ చరిత్ర తెలుసా?



**మన ప్రజాగళం న్యూస్ :** ఐపీఎల్ సందడి మొదలైంది. మెగా వేలం కనీవినీ ఎరుగని రీతిలో జరిగింది. ఆదివారం మొదలైన ఈ వేలం ఐపీఎల్ చరిత్రలో మునుపెన్నడూ చూడని విధంగా ఆటగాళ్లు భారీ ధర పలికారు. ఈ నేపథ్యంలో తొలిరోజు 10 ఫ్రాంఛైజీలు కలిపి 72 మంది ఆటగాళ్లను కొనుగోలు చేశాయి. దీనికోసం రూ.467 కోట్లు ఖర్చు చేశాయి.ఇందులో.. తొలిరోజు మొత్త మీద పంత్ - రూ.27 కోట్లతో అత్యధిక ధర పలికి రికార్డ్ సృష్టించాడు. ఇక విదేశీ ఆటగాళ్లలో బట్లర్ - రూ.15.75 కోట్ల ధర పలకగా.. ఇప్పటి వరకూ ఇంటర్నేషనల్ అరంగేట్రం చేయని క్రికెటర్ల జాబితాలో రసీఖ్ సలాం - రూ.6 కోట్లతో అత్యధిక ధర పలికారు. అయితే 72 మందిలో వార్నర్ లేకపోవడం గమనార్హం.అవును... ఐపీఎల్ లో ఆల్ టైం ఫేవరెట్.. అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడైన డేవిడ్ వార్నర్ ను తొలి రోజు వేలంలో ఏ జట్టూ కొనుక్కోలేదు. ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది. డేవిడ్ వార్నర్ కి ఈ పరిస్థితి ఏమిటి అంటూ ఆన్ లైన్ వేదికగా అభిమానులు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా... వార్నర్ ఐపీఎల్ కెరీర్ మరోసారి చర్చకొచ్చింది.సౌదీ అరేబియాలోని జెడ్డాలో నవంబర్ 24 ఆదివారం జరిగిన ఐపీఎల్ 2025 మెగా వేలంలో డేవిడ్ వార్నర్ ను ఏ జట్టూ దక్కించుకోకపోవడం ఆసక్తిగా మారింది. టీ20 చరిత్రలో వరుసగా రెండు సెంచరీలు చేసిన తొలి బ్యాటర్ గా డేవిడ్ వార్నర్ ఘనత సాధించాడు. మూడూ సీజన్స్ (2015, 17, 19) లో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు.38 ఏళ్ల డేవిడ్ వార్నర్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన వారి జాబితాలో ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్నాడు. ఇందులో భాగంగా... 184 మ్యాచ్ లు ఆడిన వార్నర్ 40.52 సగటుతో 6,565 పరుగులు చేశాడు. 139.77 స్ట్రైక్ రేట్ తో నాలుగు సెంచరీలు, 62 హాఫ్ సెంచరీలు సాధించాడు.వీటిలో 663 ఫోర్లు, 236 సిక్స్ లు ఉండగా.. 83 క్యాచ్ లు కూడా అందుకున్నాడు. 2019లో అత్యుత్తమ సగటు నెలకొల్పాడు. ఆ సీజన్ లో 12 మ్యాచ్ లు ఆడి 69.20 సగటుతో, 143.86 స్ట్రైక్ రేట్ తో 692 పరుగులు చేశాడు. వీటిలో 1 సెంచరీ 8 అర్ధసెంచరీలు ఉన్నాయి. ఈ సీజన్ లోనే 57 ఫోర్లు 21 సిక్స్ లు బాదేశాడు.కాగా... గత ఏడాది అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో భారత్ తో జరిగిన ప్రపంచ కప్ ఫైనల్ అతని చివరి వన్డే కాగా.. పాకిస్థాన్ తో జరిగిన సిరీస్ టెస్టుల్లో చివరిది. ఈ సిరీస్ అనంతరం వార్నర్ టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పాడు. ఇక చివరి టీ20 మ్యాచ్ యూఎస్ -- వెస్టిండీస్ మధ్య జరిగిన టీ20 ప్రపంచ కప్ లోనిది!